


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 డిసెంబర్ 2025 11 పేజీలు





## మహాత్మానగర్ గ్రామపంచాయతీలో

# దొంగ ఓట్ల కలకలం..

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితా చుట్టూ కొనసాగుతున్న పరిణామాలు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కు వ్యవస్థలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు గ్రామంలో కలకలం రేపుతున్నాయి. గ్రామంలో నివసించని వ్యక్తుల ఓట్లు ఇప్పటికీ ఓటర్ జాబితాలో కొనసాగుతుండటంతో, నిజమైన స్థానికుల అభిప్రాయాలకు విలువ తగ్గుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలపై, గ్రామ పాలనపై ప్రభావం చూపుతున్న ఈ 'దొంగ ఓట్ల' అంశం ఇప్పుడు మహాత్మానగర్ గ్రామపంచాయతీలో ప్రధాన సమస్యగా మారింది. 2లో

- మహాత్మానగర్ గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితాపై తీవ్ర వివాదం
- గ్రామంలో నివాసం లేని ఓటర్లు ఇప్పటికీ జాబితాలో కొనసాగుతున్నారని ఆరోపణలు
- దాదాపు 15 ఏళ్లుగా గ్రామానికి దూరంగా ఉన్నా ఎన్నికల్లో ఓటు వినియోగం
- గ్రామ పాలన, కీలక నిర్ణయాలపై స్థానికేతర ఓటర్ల ప్రభావం
- ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా మారిన ఓటర్ల వ్యవస్థ
- నివాసం లేని ఓట్లను వెంటనే తొలగించాలని ఎన్నికల అధికారులకు డిమాండ్





ఓటర్లుగా నమోదై ఉన్నవారి నివాస గృహాలు

## పంచాయతీ ఎన్నికలను

# సమర్థవంతంగా నిర్వహించాలి

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, హుజురాబాద్

2లో



## 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# సర్వం సిద్ధం

- 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య - సుల్తానాబాద్

2లో



# మహాత్మానగర్ గ్రామపంచాయతీలో దొంగ ఓట్ల కలకలం..




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

### - మహాత్మానగర్లో 'లేని నివాసాల' ఓట్లు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తున్న ఓటరు జాబితా

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పవిత్రమైనది. కానీ ఆ ఓటు నిజమైన నివాసంతో, నిజమైన పౌరుడితో అనుసంధానమై ఉండకపోతే అదే ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా మారుతుంది. తిమ్మాపూర్ మండలం పరిధిలోని మహాత్మానగర్ గ్రామపంచాయతీలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాలు ఇదే విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.



### - ఎల్ఎండి క్వార్టర్లో మొదలైన ఓటర్ల కథ

మానేరు డ్యామ్ నిర్మాణంలో భాగంగా అప్పట్లో ఏర్పాటు చేసిన ఎల్ఎండి క్వార్టర్లో ఉద్యోగులు నివసించిన సమయంలో తమ ఓటును అక్కడ నమోదు చేసుకున్నారు. ఆ కాలంలో అది సహజ ప్రక్రియే. అయితే కాలం మారింది. ఉద్యోగులు బదిలీలతో వివిధ శాఖలకు వెళ్లిపోయారు. కొందరు పూర్తిగా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఇక దాదాపు పది సంవత్సరాల క్రితమే ఈ క్వార్టర్స్ నివాసయోగ్యం కాకపోవడంతో తొలగించబడ్డాయి. ఆ ప్రాంతంలో మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్మాణం కూడా జరిగింది. అంటే అక్కడ ఇక నివాసమే లేదు.

### - నివాసం లేనివారికి ఓటు ఎలా?

క్వార్టర్స్ తొలగించి పదేళ్లు గడిచినా, అక్కడ ఒకప్పుడు నివసించిన వారి ఓట్లు మాత్రం అలాగే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వారు అక్కడ నివసించకపోయినా, శాసనసభ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వినియోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం ఓటు వేయడమే కాదు%ౌ% గ్రామ పాలనపై, పాలకవర్గాల ఎంపికపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోందన్నదే అసలు ఆందోళన.

### - ఎన్నికల సర్వేలు ఎందుకు పనిచేయడం లేదు?

ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహించి, నివాసం లేని ఓటర్లను తొలగించాల్సి ఉంది. కానీ మహాత్మానగర్లో ఈ ప్రక్రియ కేవలం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత 15 ఏళ్లుగా నివాసం లేని వందలాది ఓట్లు అలాగే కొనసాగుతుండటంతో ప్రజాస్వామ్య న్యాయం దక్కుతుందా? అని శాశ్వత నివాసులు ప్రశ్నిస్తున్నారు.

### - 300కు పైగా ఓట్లు ప్రతి ఎన్నికపై ప్రభావం

స్థానికుల అంచనా ప్రకారం గ్రామపంచాయతీ పరిధిలో 300కు పైగా అక్రమ / దొంగ ఓట్లు ఉన్నాయి. ప్రతి ఎన్నికలో ఇవి ఫలితాలపై కీలక ప్రభావం చూపుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నివసించే ప్రజల అభిప్రాయాలు పక్కన పడిపోతుండగా, గ్రామానికి సంబంధం లేని ఓట్లే పాలనను నిర్ణయిస్తున్నాయన్న భావన తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది.

### - చట్టం ఏం చెబుతోంది?

భారత ఎన్నికల చట్టం (Representation of the People Act - 1951) ప్రకారం: ఒక వ్యక్తికి ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉంటుంది ఓటరుగా ఉండాలంటే నిజమైన, శాశ్వత నివాసం అవసరం.. నివాసం లేని చోట ఓటు కొనసాగించడం చట్ట విరుద్ధం...అయితే ఈ నిబంధనలు అమలవుతున్నాయా అన్నదే మహాత్మానగర్ ప్రజల ప్రశ్న.

### - ఇప్పటికైనా చర్యలు కావాలి

ఇంటింటి సర్వే నిర్వహించి నివాసం లేని ఓట్లను తొలగించి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### - ప్రజాస్వామ్యానికి ఇది పరీక్షే

గ్రామ భవిష్యత్తు గ్రామంలో నివసించే ప్రజల చేతుల్లోనే ఉండాలి. ఓటు హక్కు ఒక ఆయుధం కాదు, అది బాధ్యత. ఆ బాధ్యతను నిర్వర్తించాల్సింది వ్యవస్థే. నిజమైన ప్రజాస్వామ్యం నిలవాలంటే, ఓటరు జాబితా శుద్ధి అత్యవసరం. మహాత్మానగర్లో జరుగుతున్న ఈ పరిణామాలు ు రేపు మరెన్నో గ్రామాలకు హెచ్చరికగా మారవచ్చని స్థానికులు భావిస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**సూర్య, హుజురాబాద్**

మూడవ(చివరి) విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం ఆమె హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు - 2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుందని అన్నారు. హుజురాబాద్ డివిజన్ లోని జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి-సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనున్నాయని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్



లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో ఆమె మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి నివేదికలు అధికారులు సమర్పించాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. మూడో విడత పంచాయతీ ఎన్నికలు ఈ నెల 17న జరగనున్న నేపథ్యంలో

ఎన్నికల నిర్వహణ తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎవరికి సెల్ ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అధికారుల సెల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయించి, ఎన్నికల అధికారుల వద్ద తప్పక భద్రపరచాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునీత, మోడల్ కోడ్ ఆఫీసర్ జక్కరి నరేందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో మహిళా ఓటర్లే అధికం

**సూర్య, హుజురాబాద్**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ మండలంలో ని 20 గ్రామాల్లో ఓటు వేసే వారిలో మహిళలే అధికంగా ఉన్నారు. అభ్యర్థుల గెలుపు ఓటములను వారే నిర్ణయించే పరిస్థితిలో ఉండడంతో పోటీ చేసేవారు మహిళలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాలలో మొత్తం ఓటర్లు 35943 మంది ఉండగా వారిలో పురుషులు 17257 మంది మహిళలు 18686 మంది ఉన్నారు. మండలంలో అత్యధికంగా చెల్పూర్ లో 4542 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళలు 2375 పురుషులు 21 67 మంది, పెద్ద పాపయ్య పల్లి లో 28 75 ఓటర్లు ఉండగా మహిళలు 1472 పురుషులు, 1403 మంది, రాంపూర్ లో 2753 మంది ఉండగా 1405 మంది మహిళలు, 1348 మంది పురుషులు, సిరిసపల్లిలో 27 0 2 మంది ఉండగా మహిళలు 1446 మంది, పురుషులు 1256 మంది, పోతిరెడ్డి పేటలో 23 21 మంది ఉండగా మహిళలు 1185 పురుషులు 11 36 మంది, కందుగుల లో 23 57 మంది ఉండగా మహిళలు 12 29 మంది పురుషులు 1128 మంది, సింగపూర్ లో 2222 మంది ఉండగా మహిళలు 11 69 మంది పురుషులు 10 53 మంది, తుమ్మనపల్లిలో 247 మంది ఉండగా మహిళలు 10 74 పురుషులు 973 మంది, శాలపల్లి బిఇందిరానగర్ లో 17 49 మంది మహిళలు 906 పురుషులు 843 మంది, కనుకుల గిద్దెలో 17 48 మంది అందులో మహిళలు 932 మంది పురుషులు 816 మంది, మండలంలో అతి తక్కువ ఓటర్లు బత్తలపల్లి లో 448 మంది ఉండగా అందులో పురుషులు 213 మంది, మహిళలు 235 మంది ఉన్నారు. ఏది ఏమైనా మండలంలో బుధవారం జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తలరాతలు మార్చేది మాత్రం మహిళలే అని చెప్పవచ్చు.

# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**సూర్య - సుల్తానాబాద్ 01**

పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ బషీరోద్దీన్ ,ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 17 డిసెంబర్ 2025




### కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు

# దివాళా రాజకీయాలకు నిదర్శనం

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**




రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమైనవని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఖతమైందని కాంగ్రెస్ నేతలు చెబుతుండటం హాస్యాస్పదమని,కేటీఆర్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం పరువు కోసం కాదు పార్టీ శ్రేణులకు ధైర్యం, దిశానిర్దేశం ఇవ్వడానికెనని తెలుసుకోవాలని హితవు పలికారు.కాంగ్రెస్ నాయకులకు ఆత్మీయత అంటే ఏంటో తెలియదని అధికారం అంటే దౌర్జన్యమని భావించే వాళ్లకు ఆత్మీయ సమావేశాల ఉద్దేశం అర్థం కాదని ఏద్దేవా చేశారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకోవాలని, అసమర్థ పాలనకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్,అరికెలా వినయ్,ఎస్ కె అఫ్రోజ్, కళ్యాణపు యాశ్వంత్, కట్ట సిద్ధార్థ, కుర విష్ణు, సామల శ్రీకర్,గుజ్జిల్ల అభినయ్,బాసాని అనీష్ కుమార్, కాసార్ల మని శర్మ, బినవేణి యశ్వంత్, కోయేటి జాశ్వంత్, కంకణాల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# అభద్రతాభావంతోనే కేటీఆర్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్**

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడితే పట్టించుకోని నువ్వా వారిని ఆదుకునేది, మీ ప్రభుత్వం హయాంలో సర్పంచులకు సమయం కూడా ఇవ్వని కేటీఆర్ ఇప్పుడు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాను అనడం విడ్డూరంగా ఉంది, మూడో విడత పూర్తి కాకముందే హుటాహుటిన అభినందన సభ పెట్టడం దేనికో కేటీఆర్ చెప్పాలి.మీ క్యాడర్లో తప్పుడు విధానంతో ఉత్సాహపరచడానికి తప్ప మరి ఏమీ లేదు, అభద్రతాభావంతోనే కేటీఆర్ అబద్దపు మాటలు మాట్లాడుతున్నాడని, మండలంలో 10 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ విజయం ప్రజాపాలనకు నిదర్శనమని,ప్రతి గ్రామంలో ఓటు బ్యాంకు పెరిగిందని,ఏ పార్టీ అభ్యర్థి గెలిచిన పల్లెల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మా మంత్రులు ఎమ్మెల్యేలు చెప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లాలని కేటీఆర్ మాట్లాడుతున్నాడని,ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు,ఇచ్చిన హామీలు అమలు చేయలేని దద్దమ్మలు మీరు,మొదటి రెండో విడత ఫలితాలు లాగానే మూడో విడత ఫలితాలు రాబోతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరుశురాం,జిల్లా నాయకులు లింగాల భూపతి, శ్రీనివాసరెడ్డి,కట్కం రాజశేఖర్,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్,మునిగల రాజు,చుక్క రాజశేఖర్,శ్రీనివాస్ గౌడ్,మిరాల శ్రీనివాస్ యాదవ్,గుగ్గిళ్ళ భరత్ గౌడ్,చేన్నవేణి ప్రశాంత్,కే. మనోజ్,జనార్దన్ రెడ్డి,బండి పరుశురాం,ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఓటు హక్కు మాత్రమే కాదు... బాధ్యత కూడా...

**సూర్య, గంభీరావుపేట**



భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ద్వారా దేశంలోనిపౌరులందరికీ అనగా కులము, మతము, ప్రాంతము, జాతి,భాష,లింగ బేదం లేకుండా ఈ దేశములోని 21 సంవత్సరాల పైబడిన పౌరులందరికీ సార్వత్రిక వయోజన ఓటు హక్కును నాటి రాజ్యాంగ నిర్మాతలు కల్పించడం జరిగింది. ఆ తర్వాత కాలంలో అనగా 1988 లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా వయోజన ఓటు హక్కు కనిష్ట వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదిస్తూ 18 సంవత్సరాల పైబడిన వయోజనులందరికీ సార్వత్రిక వయోజన ఓటు హక్కును ప్రభుత్వం కల్పించింది. ఈ పవిత్రమైన ఓటు హక్కు ద్వారా వయోజనులు కచ్చితంగా తమ బాధ్యతను గుర్తించి ఓటు హక్కు వినియోగించుకోవాలి. నీ గ్రామం, నీ వార్డులో నిలిచిన వ్యక్తుల్లో కులము, మతము,భాష,పార్టీ అని చూడకుండా సమర్థవంతంగా పనిచేసే వ్యక్తిని ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవడానికి రాజ్యాంగం కల్పించిన హక్కును బాధ్యతగా నిర్వర్తించాలి.

**- టేకుమల్ల శ్రీకాంత్**
**ప్రభుత్వ ఉపాధ్యాయుడు, గంభీరావుపేట**

## తోటి జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రూ. 10వేల నగదు అందజేసిన జర్నలిస్టులు**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కేంద్రానికి చెందిన మన వార్త రిపోర్టర్ మిట్టపల్లి బాలరాజు గత 15 రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. వారికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబమైన వారికి టియుడబ్ల్యూజె ఐజేయు అధ్యక్షుడు అబ్దుల్ రహీం కార్యవర్గ సభ్యులు అరిగే రమేష్, పల్లె శ్రీనివాస్, అర్జున్ రెడ్డితోపాటు మాజీ అధ్యక్షుడు పాపా గారి యాదగిరి గౌడ్, జర్నలిస్టులు



బొంగు మల్లేశం సంతోష్‌లతో కలిసి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు నగదు అందజేశారు.

## తడగొండను ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ద

**- ఎమ్మెల్యే**

**సూర్య, బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు నూతన పాలకవర్గం గంగాధర క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలిశారు. గెలిచిన అభ్యర్థులందరిని అభినందించి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తానని గ్రామంలో సమస్యలు రాకుండా చూసుకోవాలని తడగొండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేల మీరు పనిచేయాలని కోరిన చొప్పదండి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం.

## సర్పంచ్ ఫోరం రూరల్ అధ్యక్షులుగా సామ తిరుపతిరెడ్డి

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా సామ తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక యాడు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ శాఖ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జనగామ కనుకసేను నాయీ, ఉపాధ్యక్షులుగా ఎలగందుల దేవయ్య నాయీ, గౌరవ అధ్యక్షులుగా సాగరం దేవదాసు, ప్రధాన కార్యదర్శులుగా జనగామ మల్లికార్జున్, కోశాధికారిగా జనగామ ఓంకార్, సహాయ కార్యదర్శిగా ఎలగందుల రమేష్, గౌరవ సలహాదారుగా జనగామ తిరుమల్, శ్రీనివాస్ నాయిలను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు.

## పోగొట్టుకున్న పర్సు అప్పగించిన ఈ పంచాయతీ ఆపరేటర్ గౌతమ్

**సూర్య, బోయినపల్లి**



ద్వి చక్రంపై వెళ్ళే తొందరలో కింద పడిపోయిన పర్సు ని తిరిగి వారికి అప్పగించిన వైనం కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకుంది.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన లక్కాకుల రవి అనే వ్యక్తి గంగాధర నుండి జగిత్యాల వెళ్ళే మార్గంలో గంగాధరలో పర్సు పడిపోయింది. బోయినపల్లి ఈ పంచాయతీ ఆపరేటర్ బొంగొని గౌతంకి దొరికింది. అందులో 4 ఏటీఏం,250 రూ.లు,పాన్ కార్డు,ఆధార్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,ఫారెన్ కరెన్సీ ఉన్నాయి.అందులో ఉన్న కార్డుల ఆధారంగా ఆ సదరు వ్యక్తిని గుర్తించి సమాచారం అందించి వారి పర్సు వారికి అప్పగించడం జరిగింది.దానికి సదరు వ్యక్తి సంతోషంగా ధన్యవాదములు తెలుపడం జరిగింది.

## అయ్యప్ప భక్తుల వాహనాన్ని ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామం నుంచి అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన అయ్యప్ప భక్తుల వాహనాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి రాజు, సొల్లు హరీష్, దొమ్మటి విజయ్, ఎల్లయ్యతో పాటు గ్రామస్తులు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

బుధవారం 17 డిసెంబర్ 2025 4


# అధికారులు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**సూర్య పెగడపల్లి**

విధులు నిర్వహించే ప్రతి అధికారి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మండలం కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం మూడో విడత గ్రామపంచాయతీకి ఎన్నికల ఏర్పాట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ బాక్స్ లను పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని కేంద్రాల వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, మదన్ మోహన్, రవి కుమార్, జగిత్యాల ఆర్డీవో మధు సుదన్ గౌడ్, డీఎస్పీ రఘు చందర్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, తహసిల్దార్ ఆనంద్ కుమార్, ఎం.పి.ఓ శశి కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత సర్పంచ్ ఎన్నికలకు భారీ బందోబస్తు

**- పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు 163 బిఎన్ఎస్ అమలు**

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూడవ విడతకి సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి, ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 45 రూట్స్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్‌తో



మొత్తం 853 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం, బైక్ ర్యాలీలు, డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. కోడ్ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

## సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా

**- మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల అర్బన్**



సీనియర్ సిటీజెన్లకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా వారి 2026 నూతన సంవత్సర గోడ క్యాలెండర్లను మంత్రి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు వయోధికులకు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, పూసాల అశోక్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, ఎమ్.డి.యాకుబ్, ప్రకాష్ రావు, ఎమ్.డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, రాజ్ గోపాల్ చారి, సంజీవ రావు, నారాయణ, పుల్లూరి సత్యనారాయణ ఇంద్రయ్య, కరుణ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**- ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

**సూర్య ధర్మపురి**



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు పది రకాల పరీక్షలు చేయించుకునేలా ఆరోగ్య కార్యకర్తలు చూడాలని అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్‌లు, ఏఎన్ఎంలు, సూపర్ వైజర్‌ల పనితీరు గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలను, ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు. సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి ఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ ప్రభుత్వం

**- మాజీ మంత్రిపై మండిపడ్డ మంత్రి అడ్లూరి**

**సూర్య ధర్మపురి**



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గత పది సంవత్సరాలలో చేసిన అరా చకాలు, అవినీతిపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధ్వజమెత్తారు మంగళవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ మీ బీఆర్ఎస్ ప్రభుత్వము, వారి నాయకత్వమేనని అన్నారు. సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో ఒక్క సంక్షేమ హాస్టల్ భవనం కూడా నిర్మించలేదని ప్రజలకు తెలుసునని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, అభివృద్ధి చేయని మీరు, నాపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజల తీర్పే మీ రాజకీయ వైఫల్యానికి సమాధానమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనపట్ల దినేష్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సర్పంచుల మండల ఫోరం అధ్యక్షునిగా న్యావనంది శేఖర్

**సూర్య-కథలాపూర్**



మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండల కేంద్రం నాకు చెందిన న్యావనంది శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళ వారం మెజారిటీ సర్పంచులు ప్రత్యేక సమావేశమై సంతకాలు చేసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పిసిసి కార్యవర్గ సభ్యుడు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెదలు సత్యనారాయణ, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, బజాజ్ మహేష్ తదితరులు ఉన్నారు.

## పుణ్య క్షేత్రలకు వెళ్లే భక్తులకు అద్దెకు జగిత్యాల ఆర్టిసి బస్సులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ధనుర్మాసం సందర్భంగా వివిధ దేవాలయాలకు దర్శనానికి వెళ్లే భక్తులకు అద్దె ప్రాతిపదికన ఆర్టిసి బస్సులను ఇస్తున్నామని ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల డి.ఎం కల్పన తెలిపారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ ధనుర్మాసం ను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం పరిపాటని ఈ నేపథ్యంలో భక్తులందరు సమిష్టిగా ఆర్టిసి బస్సును అద్దెకు తీసుకొని దర్శనాలను భద్రంగా చేసుకోవచ్చున్నారు. ఆర్టిసి బస్సులను అద్దెకు తీసుకోవాలని భావించే వారికోసం కొత్త బస్టాండ్‌లోని ఎంక్వయిరీ నెంబర్ 9493310269లో సంప్రదించాలని డి.ఎం. కోరారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్త్

**సూర్య గొల్లపల్లి**



మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఎన్నికల కు సంబంధించిన పటిష్ట బందోబస్తు, సకల ఏర్పాట్లు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఎస్వి కృష్ణ సాగర్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి హాజరయ్యారు. పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి నేడు జరిగే పంచాయతీ ఎన్నికల గురించి సిబ్బంది అందరికీ బ్రీఫింగ్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని మాట్లాడుతూ నేడు జరిగేటువంటి పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగుటకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిబ్బంది అందరూ జాగ్రత్తగా తమ విధులు నిర్వర్తించాలని, సూచించినారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి. రఘు చందర్, జగిత్యాల జిల్లా ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 17 డిసెంబర్ 2025



## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

**- శాంతి, స్వేచ్ఛ, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు శాంతి, స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాలలోని 91 గ్రామ పంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల జోన్ పరిధిలోని భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లోని102 గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరగనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 1720 పోలింగ్ కేంద్రాల లో 1167 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 563 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. ఇద్దరు డీసీపీ లు, ఏడుగురు ఏసీపీలు, 32 మంది సీఐలు, 97 మంది ఎస్ఐలు, 270 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు,



520 మంది కానిస్టేబుళ్లు, 240 మంది హోం గార్డులు, ఇతర సిబ్బంది మొత్తం 1700 మంది పోలీలు, భద్రతా సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## వినూత్న కార్యక్రమాలతో విషయ పరిజ్ఞానం

**- ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**

**- ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఇద్దరు విద్యార్థినుల జన్మదిన వేడుకలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వినూత్న కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినులు తోట ఆరాధ్య, తోట ఆరుహి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో కవల విద్యార్థినుల జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్తాబై పాఠశాలకు వచ్చిన ఇద్దరు అమ్మాయిలు తన తోటి సహచరులతో ఆనందంగా గడిపారు. ఇద్దరమ్మాయిలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో



ఉన్నత స్థానంలో నిలవాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. అమ్మాయిలకు వారు స్వీట్లు తినిపించి, దీవించి, ఆశీర్వదించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల పిల్లలు ఆరాధ్య, ఆరుహిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాల పిల్లల పుట్టినరోజు వేడుకలను పాఠశాలలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, పిల్లల కళ్ళల్లో ఆనందం వెల్లివిరియాలనేదే తమ ఆశయమని ఆయన అన్నారు. పిల్లల సంతోషం కోసమే పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. సకల సౌకర్యాలు, చక్కటి ఉచిత విద్యను అందిస్తున్న ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చదివించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి వేలాది రూపాయల డబ్బులు వృధా చేసుకోవద్దని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్.ఎం. ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**- గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి - మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య ముత్తారం**

మంత్రిని కలిసిన అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం రోజున హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును నూతనంగా ఎన్నుకోబడిన అడవి శ్రీరాంపూర్ నూతన పాలకవర్గం ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్, ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు వీరగోని అంజి, రత్న జంపయ్య, లక్కం ప్రభాకర్, నాయిని సంపత్, సదా స్వామి, మదన్, సందయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అత్యధిక మెజార్టీ సాధించినందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అభినందించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజల మన్ననలను, ఆశీస్సులను పొందాలని సూచించారు.



## కాంగ్రెస్ సీనియర్ నేత అంతటి రాయలింగు గౌడ్ మృతి

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంతటి రాయలింగు గౌడ్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. పలువురు కాంగ్రెస్ నాయకులు రాయలింగు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జిల్లా గంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అయిన రాయలింగు గౌడ్ 11 సంవత్స రాలు ఉపసర్పంచ్‌గా, పలుమార్లు వార్డు సభ్యుడిగా ఆయన సుల్తానాబాద్ ప్రజలకు సేవలందించారు. రాయలింగు మృతి వార్తతో సుల్తానాబాద్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.

## నేటి నుంచి ధనుర్మాస వ్రత మహోత్సవాలు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**

రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 16 నుంచి జనవరి 15 వరకు ధనుర్మాస వ్రత మహోత్సవాలు నిర్వహి స్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు జగన్నాథచార్యులు తెలిపారు. ఈనెల 23న స్వామి మాస కల్యాణం, 30న వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందన్నారు. జనవరి 10న కూడారై ఉత్సవం,14న గోదారంగనాయక స్వామివార్ల కళ్యాణం జరుగుతుందని అన్నారు.15న మకర సంక్రాంతి వేడుకలు నిర్వహించడంతోపాటు ప్రతిరోజు ఉదయం 5.30 గంటలకు స్వామివారి తిరుప్పావై సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్న మాజీ కౌన్సిలర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





మాజీ కౌన్సిలర్ గాదె మాధవి మా కుటుంబాన్ని మానసికంగా ఇబ్బంది లకు గురి చేస్తుంది. మాకు ఏమి జరిగిన దానికి ఆమె పూర్తి బాధ్యత వహించాలని గాదె విజయ, వెంకట కృష్ణ రెడ్డిలు ఆరోపించారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో వీరు మాట్లాడుతూ మాకు వారసత్వంగా వచ్చిన భూమిని,మాకు తెలియకుండానే ఇతరులకు విక్రాయించడంతో పాటు 18 మందితో కేసులు పెట్టించ్చిందని వాపోయారు. సర్వే నెంబర్ 225, సర్వే నెంబర్ 36 సంబందించిన భూములు కోర్టు కేసులో ఉన్నాయని, ఆ భూములకు సంబందించి ఎవరు లావాదేవీలు జరుపవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. గతంలో కౌన్సిలర్ గా ఉన్న సమయంలో అధికార బలంతో పలు మార్లు కేసులు పెట్టించి, ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడు అధికారంలో లేకపోయిన మమ్మల్ని ఎవరు ఏం చేయలేరంటూ వేదిస్తున్నారు. పలుకుబడి ఉందనే నెపంతో భయబ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఒకే సర్వే నంబర్ గల భూమిని, వివిధ వ్యక్తులకు అమ్మి అందరిని మోసం చేస్తుందన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. బుధవారం జరగనున్న తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పనిచేసే అధికారులు వివరాలు పోలింగ్ కేంద్రాల ఏర్పాటులు తదితర అంశాలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్నా, ఎంపీడీఓ భాస్కర్ రావు, ఎంఈవో నరేంద్ర చారి, ఎవో ఉమాపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం గంగ్ర దేవేందర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ సిరిపురం గిరి తదితర సిబ్బంది ఉన్నారు.

## రత్నాపూర్ ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

**సూర్య సెంటినరీ కాలనీ**





రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. దేవాలయంలో అర తులం బంగార పుస్తేలు, గుండ్లు, 12 తులాల వెండి సామాగ్రి, వడ్డాణాలు, పుస్తెలు ఎత్తుకెళ్లారు. హుండీ పగలగొట్టి, దూరంగా పొదలలో పడేశారు. పూర్తిగా వీటి విలువ సుమారు రూ. 63 వేల వరకు ఉంటుందని గౌడ సంఘం పెద్దమనిషి ముక్కెర కుమార్ రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐటి శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రామగుండం కమిషనరేట్ నుండి డాగ్స్ స్క్వాడ్ వచ్చి పరిశీలించాయి.

## నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావుకు ఘన సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లద్నాపూర్ లక్ష్మీనగర్ ఫ్లాట్స్ వాసులు మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆమెకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఇటీవల లక్ష్మీనగర్‌లో నెలకొన్న విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై ఇప్పటికే వినతి పత్రం అందజేసిన నేపథ్యంలో, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించాలని సర్పంచ్‌ను కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ సహకారం ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమ హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని స్పందించిన సర్పంచ్‌పై విశ్వాసం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి పనుల్లో కలిసి నడుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ ఫ్లాట్స్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు సన్మానం

**సూర్య - మానకొండూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్లతో పాటు వార్డు సభ్యులకు బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి అధ్యక్షతన కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్, మానకొండూర్ మండల ఇంచార్జ్ గుగ్గిళ్లపు రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇద్దరు సర్పంచులు,ఇద్దరు ఉపసర్పంచులు పలువురు వార్డు సభ్యులుగా గెలవడం శుభపరిణామం అన్నారు.పల్లె పట్టణం అంటూ తేడా లేకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర సహాయ మాత్యులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనుల మూలంగానే ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ బలపడిందన్నారు.బిజెపిని నమ్మి మా పార్టీ నాయకుల గెలుపుకు సహకరించిన ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గెలిచిన చోట ఇచ్చిన హామీ లను తప్పకుండా నెరవేర్చుతామని తెలిపారు.భవిష్యత్ పూర్తిగా బిజెపిదే నని రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడం ఖాయమని అన్నారు. మండలంలోని ప్రతి నాయకుడు,కార్యకర్త ఇలాగే కష్టపడి రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చెయ్యడానికి శాయశక్తుల కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెల్లేడ గ్రామ సర్పంచ్గా గెలుపొందిన ఆడెపు రజిత విజయ్, పోచంపల్లి గ్రామ సర్పంచ్ అంబటి స్వామి, లక్ష్మీపూర్ ఉపసర్పంచ్ మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, వార్డు సభ్యులు అప్పని తిరుపతి, మానకొండూర్ గ్రామ వార్డు సభ్యులు బాషబోయిన ప్రదీప్ యాదవ్, శంషాబాద్ గ్రామ వార్డు సభ్యులు గడ్డి శ్రీకాంత్,కెల్లేడ వార్డు సభ్యులు దాసరి అంజలి చంద్రయ్య, భైరగోని అనిల్, ఎరుకొండ పవన్, మాతంగి రాజు.అన్నారం గ్రామ వార్డు సభ్యులు ఆరెల్లి శ్రీహరి తదితరులు ఉన్నారు.

# సర్పంచులను సన్మానించిన కురుమ సంఘం

**- రామడుగు కురుమ సర్పంచుల ప్రభంజనం - కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ**

**సూర్య, రామడుగు**



రామడుగు మండల కేంద్రం కురుమ సంఘ భవనములో మండల కురుమ సంఘం అధ్యక్షులు కడారి వీరయ్య కురుమ ఆధ్వర్యములో ఈనెల 11న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఎన్నికైన కురుమ సర్పంచులకు ఘనంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయి లన్న కురుమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నీతికినిజాయితీకి మారు పేరుగా ఉన్న కురుమ సంఘం నాయకులకు అవకాశమిచ్చిన ఇతర వర్గాల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడిప్పుడే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న కురుమలు రామడుగు మండలములో సర్పంచులుగా ఏడు గ్రామాలలో పోటీ చేసి ఆరు గ్రామాల్లో ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు.23 గ్రామ పంచాయితీలున్న రామడుగు మండలములో 25శాతం గ్రామాల్లో కురుమలను ఆదరించిన ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడి ప్రజాదరణ పొందాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో దేశరాజుపల్లె సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మ లచ్చయ్య కొరటపల్లి సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ పందికుంట (కురుమపల్లె) సర్పంచ్ దయ్యాల లత వీరమల్లు వన్నారం సర్పంచ్ గుంట ఓదెలు (ఓం ప్రకాష్) రామచంద్రాపూర్ సర్పంచ్ కడారి రాజేష్ రంగ సాయిపల్లె సర్పంచ్ గుడ్ల శేఖర్ వెలిచాల ఉప-సర్పంచ్ ఎల్లమ్మల కృష్ణం రాజు కొక్కెరకుంట ఉప-సర్పంచ్ ఎముండ్ల కుమార్ పందికుంట (కురుమపల్లె) ఉప-సర్పంచ్ బీర్ల వినోద్ కురుమ యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల నరసింహరాజు మండల సంయుక్త కార్యదర్శి కచ్చు లింగయ్య వన్నారం అధ్యక్షులు సేవ్వాల్ల పోచయ్య రామడుగు పెద్ద కురుమ కడారి అయిలయ్య అధ్యక్షులు కడారి రాయుడు కార్యదర్శి గుమ్ముల పెద్ద కిష్టయ్య యూత్ ప్రెసిడెంట్ కడారి రాజు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎల్కపెల్లి కొమురయ్య తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**- అడిషనల్ డిసిపి భీమ్ రావు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్లో జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహణ కోసం పకడ్బంది చర్యలు తీసుకోవాలని ఎన్నికల బందోబస్తు ఇంచార్జ్ ఆఫీసర్, అడిషనల్ డిసిపి భీమ్ రావు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం పోలీసులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, మూడో విడత సైతం ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం పోలీసులు నడుచుకోవాలని, సమస్యాత్మక గ్రామాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గొడవలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు జరపాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ పేపర్లు వెళ్లిన దగ్గర నుండి తిరిగి కౌంటింగ్ అనంతరం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు వాటిని చేర్చే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, టాస్క్ ఫోర్స్ ఏసిపి వి. సతీష్, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఇన్స్పెక్టర్ ఆఫీసర్స్ పుల్లయ్య, రామచంద్ర రావు, సరిలాల్ ప్రదీప్ కుమార్, రూట్ ఆఫీసర్లు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రసాభసగా మారిన సర్పంచ్ల అభినందన సభ

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎదుట**

**- డీసీసీ అధ్యక్షుడు నందయ్యను నిలదీసిన జీవన్ రెడ్డి వర్గీయులు**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచుల అభినందన సభ రసాబసగా మారింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎదుటనే ఎమ్మెల్యే సంజయ్తో నందయ్య సన్నిహితంగా కార్యక్రమాల్లో పాల్గొనడంపై జీవన్ రెడ్డి వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో డీసీసీ అధ్యక్షుడు నందయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు నాపై నమ్మకం ఉంచాలి. ఇంకా నాకు ప్రొబేషన్ పీరియడ్ నడుస్తోంది, నా వల్ల జగిత్యాల కాంగ్రెస్కు లేదా జీవన్ రెడ్డికి చెడ్డ పేరు వస్తే అర్ధగంటలో రాజీనామా చేస్తా అన్నారు. అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడటం లేదు. రాజీనామా పత్రం జేబులోనే ఉంది, నా పదవి జీవన్ రెడ్డి ఇచ్చిన భిక్ష, ఆయనకు నందయ్య అంటే నమ్మిన బంటు అనే పేరు ఉంది అన్నారు. లూజ్ కామెంట్స్ చేయొద్దు. ఇష్టం లేకపోతే ఇదే స్టేజ్పై రాజీనామా చేసి వెళ్తా, జీవన్ రెడ్డి అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లను, ఈ పదవి ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అని స్పష్టం చేశారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐడిబిఐ బ్యాంకు భారీ విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మదేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఐడిబిఐ బ్యాంకు వారు రూ. 74,08,700 రూపాయల భారీ విరాళం CSR కింద అందచేశారు, ఈ విరాళం నూతనము నిర్మిస్తున్న రెటీనా డిపార్ట్ మెంట్లో మాడ్యులర్ 3 ఆపరేషన్ థియేటర్లకు, అశోక్ ల్యాండ్ బస్ గురించి ఈ డబ్బును విరాళంగా అందచేశారు, ఆ డబ్బును ఆ కార్యక్రమానికి ఖర్చుచేస్తాం. అని కంటి ఆసుపత్రి లో క్యాటరాక్ట్ ఆపరేషన్లతో పాటు గ్లకోమా, మెల్లకన్ను, రెటీనా వంటివి కరీంనగర్ లో అందుబాటులో లేని సేవలు మన ఆసుపత్రిలో లభ్యం. ప్రతి గురువారం ఎవరు వచ్చినా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తాం(తెల్ల రేషన్ కార్డు, 50 ఇయర్స్ వయసు తప్పనిసరి). రెటీనా డిపార్టుమెంటు సుమారుగా 5 కోట్ల బడ్జెట్తో ప్రారంభిస్తున్నాము ఈ సేవ కేవలం హైదరాబాద్ లో మాత్రమే లభ్యం అని ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హెూల్లా,బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్. టి. మురళీధర్ రావు, ముక్క శరత్ కృష్ణ, మ్యాదం శివకాంత్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో మూడో విడత జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్ఐ ఆవుల తిరుపతి సూచించారు. ఎన్నికల సందర్భంగా మంగళవారం ఎస్ఐ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. స్వేచ్ఛా, నిష్పక్షపాత ఎన్నికలు జరగాలంటే ప్రతి ఓటరు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టం, శాంతి పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని ఎస్ఐ పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో వివాదాలు, గుంపుల ఘర్షణలు సృష్టించే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అక్రమ ప్రయోజనాల కోసం డబ్బు, మద్యం, బహుమతులు స్వీకరించడం నేరమని, ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా తప్పుడు ప్రచారం, పుకార్లు వ్యాప్తి చేయడం కూడా శాంతి భద్రతలకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, అనుమానాస్పద కదలికలు, బెదిరింపులు, అక్రమ రవాణా, బహుమతుల పంపిణీ కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ పేర్కొన్నారు.

## బాల్య వివాహాలతో సమాజానికి చేటు

**సూర్య, హుజురాబాద్**



అక్కడక్కడ జరుగుతున్న బాల్య వివాహాలతో సమాజానికి చేటు అని, బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ మాదుగుల రమేష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఏరియా స్థాయి సమాఖ్య మహిళా సంఘం, జిల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు చేయడం అనేది బాలల భవిష్యత్తును నాశనం చేస్తుందని, చదువుకునే బాలికలకు తెలిసి, తెలియని వయసులో వివాహాలు చేయడం వల్ల శారీరక, మానసిక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. దీంతో ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోలేక అనేక అవకాశాలు వివాహాలు చేయడం వల్ల కోల్పోతారని అన్నారు. ఎక్కడైనా ఎవరైనా బాల్య వివాహాలు జరిపే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098కు, చైల్డ్ హెల్ప్ డెస్క్ - 9490881098 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ స్వరూప, బాలికల పాఠశాల ఇంచార్జి హెచ్ఎం ఆసియా, ఉపాధ్యాయులు సదానందం, శ్రీనివాస్, శారద, అనూష, కందుకూరి శోభారాణి, రాజు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**సూర్య, హుజురాబాద్**

మూడో (చివరి) విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. హుజురాబాద్ డివిజన్ లో ఈనెల 17న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధికారులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఆర్వోలకు, పిఓలకు, ఏపిఓలకు, రూట్ ఆఫీసర్లకు అందించేందుకు ఏర్పాటు చేశారు. హుజురాబాద్ మండలంలో ఉన్న మొత్తం 20 గ్రామాలలో ఎన్నికలు నిర్వహణ కోసం 196 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుజురాబాద్ మండలంలో 149 మంది సర్పంచ్ పదవి కోసం నామినేషన్ వేయగా ఉప



సంహరణల అనంతరం 81 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మండలంలో మొత్తం 240 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఏపివోలు 280 మంది, ఐదుగురు జోనల్ ఆఫీసర్లు, మొత్తం 20 గ్రామాలను 9 రూట్లుగా విభజించి ఒక్కొక్క రూట్‌కు ఒక్కొక్క రూట్ ఆఫీసర్, 20 గ్రామాలలో 20 మంది రిటర్నింగ్ అధికారులు, ఐదుగురు సిఐలు, 12 మంది ఎస్ఐలు, 200 మంది పోలీసులు నియమించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అధికారులకు, సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నిధులు నిర్వహించే వారంతా భోజనాల అనంతరం వారికి కేటాయించిన ప్రైవేటు పాఠశాలల వాహనాల్లో రూట్ సెక్యూరిటి ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామాలకు తరలి వెళ్లారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునీత, మోడల్ కోడ్ ఆఫీసర్ జక్కుల నరేందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంఈఓ శ్రీనివాస్, సిఐ కరుణాకర్, ఎస్ఐ యూనస్ అలీ, ఏపీఎం జ్యోతి, టిఆర్టి మాధవ రావు పాల్గొన్నారు.







# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## - సీపీ గౌష్ ఆలం

**సూర్య, జమ్మికుంట**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**- ఎన్నికల వివరాలు:** మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి.సైదాపూర్ ఐదు మండలాల పరిధి గ్రామ పంచాయతీలు: 111, మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034

**- ముఖ్య భద్రతాంశాలు:** ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు.

**- సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు:** గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**- బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్లో



స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**- స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ను కేటాయించారు. ఈ ఫోర్స్తో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్తో సిద్ధంగా ఉంటారు.

**- పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**- పోలీస్ సిబ్బంది కేటాయింపు:** మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై / హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.

**- కమ్యూనికేషన్ & నిఘా:** సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సును రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**- నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**- విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య, కరీంనగర్**



ఈ నెల 17 నుండి 25వ తేదీ వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి. కేధార్ నాథ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత రావు తెలి పారు.అదేవిధంగా ఇటీవల కరీంనగర్ జిల్లా, అలుగునూర్‌లో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి పోటీలలో కేధార్ నాథ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్, యస్. రాజులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాసవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సాయి గౌడ్,పవుల్ తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE (ADM) AT KARIMNAGAR**

**I.A No.167 OF 2022**

**In**

**O.S.No. 358 OF 2022**

BETWEEN:-

**Bakarapu Venu Yadav @ Venu** ..Petitioner/Plaintiff

AND

**Bonthala Praveen Kumar And others** .. Respondents/Defendants

To,

**R-5] Ellandla Srilatha, W/o Akula Suresh Kumar, Age: 46 yrs, Occ: Business, Occ: Govt. Employee, R/o H.No. 21-1-691, Sharadha nagar, Ramagundam mandal, Peddapalli dist.**

**R-6] Aitha Krishna Prasad, s/o Satyanarayana, Age: 44 yrs, Occ: Business, R/o H.No. 2-10-1166, Jyothinagar, Karimnagar town**

Take notice that the above named Petitioner/plaintiff has filed above **I.A no. 167 of 2022** against the Respondents /defendants for not to alienate the suit schedule property, several times notices were issued to Respondents/ defendants No. 5 and 6, but you have failed to receive the same. The case is posted on **29-12-2025 at 10: 30 a.m** for your appearance. Therefore, you have appear before the above said Court on the said date and time in person or through a pleader.

In default of your appearance the matter will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT //

**[BOMMA MALLESHAM ]**

**Advocate for Peti/Plaintiff**

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE (ADM) AT KARIMNAGAR**

**I.A No.166 OF 2022**

**In**

**O.S.No. 358 OF 2022**

BETWEEN:-

**Bakarapu Venu Yadav @ Venu** ..Petitioner/Plaintiff

AND

**Bonthala Praveen Kumar And others** .. Respondents/Defendants

To,

**R-5] Ellandla Srilatha, W/o Akula Suresh Kumar, Age: 46 yrs, Occ: Business, Occ: Govt. Employee, R/o H.No. 21-1-691, Sharadha nagar, Ramagundam mandal, Peddapalli dist.**

**R-6] Aitha Krishna Prasad, s/o Satyanarayana, Age: 44 yrs, Occ: Business, R/o H.No. 2-10-1166, Jyothinagar, Karimnagar town**

Take notice that the above named Petitioner/plaintiff has filed above **I.A no. 166 of 2022** against the Respondents /defendants for not to interfere over the suit schedule property, several times notices were issued to Respondents /defendants No. 5 and 6, but you have failed to receive the same. The case is posted on **29-12-2025 at 10: 30 a.m** for your appearance. Therefore, you have appear before the above said Court on the said date and time in person or through a pleader.

In default of your appearance the matter will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT //

**[BOMMA MALLESHAM ]**

**Advocate for Peti/Plaintiff**

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# 45వ డివిజన్‌లో మురుగు నీటి డ్రైనేజీ సమస్యలు పరిష్కారం

## - యూత్ కాంగ్రెస్ నేత మహమ్మద్ అజీమ్

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 45వ డివిజన్‌లో మురుగు నీటి డ్రైనేజీ సమస్యలు తలెత్తడంతో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ మున్సిపల్ అధికారులకు వెంటనే తెలియజేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా దగ్గరుండి పైపులు మార్చే పనులు పూర్తిచేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో డివిజన్ అభివృద్ధి కోసం ముందుండి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని TGNPDCL కార్యాలయం ఆవరణలో శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన బాస్కెట్ బాల్ సెలెక్షన్స్ లో స్థానిక వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన బి కాం ద్వితీయ సంవత్సరం విద్యార్థి గుర్రం రోహన్, ఈ నెల 24 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు చెన్నై లోని SRM యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ విద్యార్థిని అభినందించారు. తదనంతరం కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు, క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్తేజానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతీ సంవత్సరం కళాశాల నుండి విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ మునిందర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ పి రమేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఏ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

# అధికారులు సమన్వయంతో ఎన్నికలను నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం పెగడపెల్లి, ఎండపెల్లి, గొల్లపెల్లి మండలంలో జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు.



ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు పి. నరేష్, మదన్మోహన్, రవి కుమార్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డీఎస్పీ రఘు చందర్,ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## - సిపి గౌస్ ఆలం

**సూర్య, వీణవంక**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం జరగనున్న మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సిపి) గౌస్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా, సమావేశం అనంతరం ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి- సైదాపూర్ ఐదు మండలాల పరిధిలోని ?గ్రామ పంచాయతీలు 111, మొత్తం పోలింగ్ కేంద్రాలు 1034 అని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక ఏసిపి అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసిపి లను సైతం కేటాయించామని తెలిపారు. అలాగే గత



సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమి కూడింపులు పూర్తిగా నిషేధం అని, పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఈ సందర్భంగా సిపి తెలిపారు. ఇందులో 6 ఏసిపిలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్ఐలు, 40 ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178 హొంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సి.సి. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సిపి తెలిపారు. ఎన్నికల అనంతరం అదే రోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని, ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా ?సిపి గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# 'ఉపాధి హామీ' ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు

## - మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
## - తెలంగాణ లోని కేంద్ర మంత్రులు, ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలి
## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**


20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ ఒక్క పథకం తీసుకురాకపోగా ఉన్న పథకాలను తొలగిస్తోందని అన్నారు.. పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ కనీసం కూలీ రేటు పెంచాలన్న



సోయి కూడా లేదని అన్నారు.. పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని అన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్,మేకల నర్సయ్య,రమణా రెడ్డి,సుదర్శన్,మేరాజ్,మాసుం ఖాన్, తోట అంజయ్య,బషీర్, పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,అష్రఫ్,బత్తుల రాజ్ కుమార్,బషీర్,భారీ,సాయిరాం, ఉప్పరి అజయ్,యోనా తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాన్ని తారు మారు చేసిన డబల్ ఓటు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి రూరల్ మండలం కమాన్ పూర్ గ్రామంలో ఒక ఓటర్ పేరు రెండు వార్డ్ లలో నమోదయి ఉండటంతో సదరు ఓటరు రెండు ఓట్లు వేయడంతో ఆరో వార్డు అభ్యర్థి ఒక ఓటుతో ఓటమి చవి చూడవలసి వచ్చింది.వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ గ్రామంలో దండుగల కృష్ణ అనే వ్యక్తి కి సీరియల్ నెంబర్ 1132 తో 5 వ వార్డ్ లో ఓటరు గా నమోదై ఉన్నాడని అదేవిధంగా 1605 వ సీరియల్ నంబర్ తో ఆరవ వార్డులో ఓటర్గా నమోదు ఉన్నాడని అంతేకాక ఆరో వార్డులో ఒకానొక సర్పంచ్ అభ్యర్థికి పోలింగ్ ఏజెంట్గా కూడా ఉన్నాడని అయితే సదరు ఓటరు ఐదో వార్డులో ఓటు వేయడమే కాకుండా ఆరో వార్డులో కూడా రెండో ఓటు వేశారని..ఈ అక్రమ ఓటు వలన తాను ఒక్క ఓటు తేడాతో ఓడిపోయినానని కమాన్పూర్ గ్రామంలో ఆరవ వార్డ్ లో ఓడిపోయిన అభ్యర్థి కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ముఖ్య ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఓటర్ నమోదు, ఓటర్ లిస్ట్ వెరిఫై చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారితోపాటు రెండు ఓట్లు వేసిన ఓటర్పై విచారణ జరిపి కేసు నమోదు చేయాలని వారు కోరారు.దాంతో పాటు ఆరో వార్డుకు మళ్ళీ ఎన్నిక నిర్వహించి న్యాయం జరిపించాలని సదరూ అభ్యర్థి కోరారు.

# మా ఓట్లు అమ్మబడవు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్న నేపథ్యంలో హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో మూల చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి తమ ఇంటికి ఓటు కోసం ఎవరు వచ్చిన ఓటును అమ్ముకోమని చేతిలో పోస్టర్ పట్టుకొని నాయకులకు చూపుతున్నాడు. అతని చేతిలో పోస్టర్ ను చూసి ప్రచారంకు వచ్చే నాయకులు వెనక్కి వెళ్తున్నారు. ఇలా అందరూ ఉంటే బాగుండు అని గుసగుసలాడుతున్నారు.

## మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**సూర్య, ఇల్లందకుంట**



స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇల్లందకుంట మండల వ్యాప్తంగా ఉన్న 18 గ్రామాలకు గాను 17 గ్రామాలలో మూడోదశ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. భోగంపాడు సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో మిగతా 17 గ్రామాలలో సర్పంచ్ బరిలో 78 మంది, మొత్తం వార్డు స్థానాలు 166 ఉండగా 34 స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 132 స్థానాలకు 378 మంది అభ్యర్థులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## సింగరేణి సీఎండీగా డి.కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల స్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజలందరూ ప్రఉత్వ ఆసుపత్రులను వైద్య సేవలకు వినియోగించుకోవాలని,అందుకు ఆరోగ్య కార్యకర్తలున్నారని ప్రభుత్వ ఆసుపత్రుల లో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.మంగళ వారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ పిహెచ్సి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రది



ంచాలని వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు పది రకాల పరీక్షలు చేసయించుకు నెలా ఆరోగ్యకార్యకర్తలు చూడాలని ,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను ,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల మోతే వాడ పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో అనుమాని తులకు మంగళ వారం క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రోగులకు పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ మహమ్మారి వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, వ్యాధి నిర్ధారణ కోసం జిల్లాకు మొబైల్ యూనిట్ ఎక్స్ రే వచ్చినదని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల లో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. క్షయ వ్యాధి మందులు అన్ని కేంద్రాలలో ఉచితంగా అందుబా టులో ఉన్నాయని, సరియైన పద్ధతిలో మందులు వాడితే ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ శ్రీని వాస్, డాక్టర్ స్రవంతి , ఏ ఎం ఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి అయ్యప్ప ఆలయంలో వైభవంగా మహా పడిపూజ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణం లోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయం 11 వార్షికోత్సవం సందర్భంగా తిరువాభరణ సేవ, మహా పడి పూజ అగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు చరణాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ కమిటీ ఛైర్మెన్ పొన్నం రజిత రాజేశం గౌడ్ దంపతులు పూజ లో పాల్గొని అయ్యప్ప స్వామికి అష్టద్రవ్య అభిషేకం, పుష్పాభిషేకం, మహా పడి పూజ నిర్వహించారు. అనంతరం స్వాములకు, భక్తులకు అల్పాహారం ,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, అయ్యప్ప మాలధారణ భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగారావు**

**సూర్య రామడుగు**



విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగా రావు అన్నారు. ఐఐటీ పాలక్కడ్ లో సీట్ సాధించిన సరస్వతి హైస్కూల్ పూర్వ విద్యార్థి బొల్ల బత్తిని శుభచరణ్ వారి తల్లిదం డ్రులు పద్మ చంద్రమౌళిని మంగళవారం శాలువా కప్పి ఘనంగాసత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టెక్నాలజీకి అనుకూలంగా సమాజంలో విద్యార్థులు మెలగాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యానికి అనుగుణంగా కృషిచేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం ఇటీవలి ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన వీర్ల నర్సింగారావు ఉప సర్పంచ్ ఎల్లమ్మల వసంతను స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల సత్యం టీచర్స్ పాల్గొన్నారు.

## మాస్టర్స్ పట్టా పొందిన కరీంనగర్ మనీషా

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని కాపువడకు చెందిన చింతల మనిషా ఏ బొక్కల మనీషా ఇండియానా వెస్లీయన్ యూనివర్సిటీ – మారియన్ క్యాంపస్ 4201 సౌత్ వాషింగ్టన్ స్ట్రీట్, అమెరికాలో మాస్టర్స్ ( MS) పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ మాస్టర్స్ పట్టా పొందిన సందర్భంగా వారు ఉన్నత స్థాయిలో ఎదగాలని మనసారా కోరుకుంటూ లయన్ చింతల లావణ్య – కిషన్ పటేల్ బొక్కల రేణుక – జయరాం పటేల్, బొక్కల సాయికిరణ్ పటేల్, కుటుంబ సభ్యులు, పురుమల్ల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సోమారపు వెంకటేశ్వర్లు, బట్టు రాజేందర్, కామిరెడ్డి రామిరెడ్డి, వెన్నం రజిత రెడ్డి, కామిరెడ్డి నరసిం హారెడ్డి, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

## సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన మాల సంఘం

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ధ్యావ అనంతరెడ్డి పాలక వర్గ వార్డు సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం మాల సంఘం తరపున సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు శాలువా కప్పిఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాలసంఘం అధ్యక్షుడు దాసరి లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు దాసరి రాజయ్య చేరిమల లింగయ్య దాసరి లచ్చయ్య దాసరి రాజేష్ అశోక్ చెలిమల్ల తిరుపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కోరుటపల్లి సర్పంచిని సన్మానించిన బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొరటపెల్లి గ్రామంలో మూడవ సారి గ్రామ సర్పంచిగా ఎన్నికైన మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచం ద్రరావు హైదరా బాద్ కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టపరిచేందుకు పనిచేయాలని వారికి సూచించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**సూర్య కరీంనగర్**



సైనికుల వల్లనే నేడు మన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని, దేశ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించేది వారేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని, సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందని వారు తెలుపుతూ పాకిస్తాన్ చెరలో బందిగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని, సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడిపల్లి శివారులో బోర్లు, బావుల సర్వేను అడ్డుకున్న రైతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపరిది మేడిపల్లి రామగిరి ఖిల్లా శివారులో బోరు, బావుల సర్వేను మంగళవారం రైతులు అడ్డుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ కింద సుమారు 210 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకుంటుంది. దీనిలో భాగంగా పట్టా రైతులు పలు డిమాండ్లను కలెక్టర్ ముందు ఉంచారు. మా డిమాండ్లు తీర్చే వరకు భూమి ఇవ్వబోమని బోర్లు, బావులు సర్వే చేయరాదని ఆర్.డబ్ల్యు.ఎస్ డి.ఈ దాసరి రాజకుమార్ తో వాగ్వాదనకు దిగి సర్వే అడ్డుకున్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష , మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, ఆదేశాలతో తహసిల్దార్ పర్ణంది సుమన్ రైతులతో మాట్లాడారు. రైతులు తమకు అప్పగించిన భూములలో మాత్రమే సర్వే చేస్తామని తాహసిల్దార్ సుమన్ తెలిపారు.



## భూ నిర్వాసితులకు ప్రభుత్వం 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి

**- బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి**

**సూర్య- కథలాపూర్**



కలిగోట సూరమ్మ ప్రాజెక్టు కాలువలలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం రూ: 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం మండల కేంద్రంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కుడి ఎడమ కాలువ లలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ: 50 లక్షలు ఇవ్వాలని లేదంటే భూములకు బదులు సారవంతమైన భూమి నైన కేటాయించాలని అన్నారు. ప్రాజెక్టు పనులలో అవకతవకలు జరగకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు.వేసవి పంట రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎనుగు తిరుమల రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## సుల్తాన్ పూర్ లో పశు గ్రాసం దగ్ధం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన జాతర గొండ మల్లయ్య చెందిన వశు గ్రాసం ప్రమా దవశాత్తుకొని రాలి పోయింది. సుమారు 150 గడ్డి కట్టలను గడ్డివాముగా పేర్చి ఉన్న పశుగ్రాసం మంటల్లో పూర్తిగా కాలిపోయి సుమారు రూ.7500లు వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది , పోలీస్ సిబ్బంది హుటా హుటిన వచ్చి మంటలను ఆర్పేయడం తో చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా పెద్ద ప్రమాదం తప్పింది.

# సర్పంచులకు అండగా ఉంటా – అభివృద్ధికి నిధులు కేటాయిస్తా

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సర్పంచులకు అండగా ఉంటా అభివృద్ధికి నిధులు కేటాయిస్తా అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథి గా హాజరైన మంత్రి సర్పంచులు, వార్డు సభ్యులను మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రిగా అన్ని విధాలుగా సర్పంచులకు అండగా నిలుస్తాను, నిధుల విషయంలో సర్పంచులు ఆందోళన చెందవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగదని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త నుండి మంత్రిగా ఎదిగినా అని తెలిపారు.ప్రజల మధ్య



ఉన్న వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటది.నిధుల కేటాయింపులో, అభివృద్ధిలో అందాా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు. జగిత్యాల లో మాత్రం ఎవ్వరు గెలిచిన పర్వాలేదు. కానీ ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు గెలవొద్దని పార్టీ లోకి మధ్యలో వచ్చిన వారు అడ్డుకున్నారు అని విమర్శించారు. తనను కలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది సర్పంచులు అంటూ బెదిరిస్తున్నారు.నక్క లాగా వచ్చి ఉడుము లాగా తయారు అయ్యిండు, అభివృద్ధి మీ దగ్గర కాదు ప్రభుత్వం వద్ద ఉంది నిధులు కేటాయించి, అభివృద్ధి చేసేది ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిధులు వచ్చేవి మా హక్కులు కాజేసి నిధులు తన అనుచరులు బీ ఆర్ ఎస్ నాయకులకు కేటాయిస్తున్నారు అని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులను పక్కనపెట్టి బీజేపీ నాయకులను సింగిల్ విండో పర్సన్ ఇంచార్జి లుగా నియమించడం నిజమయిన కాంగ్రెస్ కార్యకర్తల పై వివక్షకు నిదర్శనం. డీ సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా నిబద్ధతగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను.ప్రలోబాలకు లొంగే నాయకుడిని కాదు.. అంటూ ఉద్వేగంగా మాట్లాడారు.జీవన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ కి కట్టుబడి పని చేస్తాను అని అన్నారు.

# మామిడి తోటల సందర్శన....

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా మంగళవారం రోజున గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలోని మామిడితోటలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా మామిడి పూత దశలో తీసుకోవాలిన జాగ్రత్తల గురించి తెలపడం జరిగింది. మామిడి పూతకు ముందు తగిన పద్ధతులు పాటించినట్లయితే పూత మరియు కాత సమయం లో చీడ పీడల ఉధృతి తక్కువగా ఉండి మంచి దిగుబడి పొందవచ్చని తెలిపారు. గత సంవత్సరం తో పోల్చినట్లయితే జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 5 – 10 శాతం మాత్రమే మామిడి తోటలలో పూత కనిపిస్తుందనినీ, దీనికి కారణం అక్టోబర్ మాసం వరకు వర్షాపాతం నమోదు కావడం వలన నవంబర్ చివరి వారం నుండి చలి తీవ్రత పెరగడం వంటి వాతావరణ మార్పుల వలన మామిడి పూమొగ్గలు ఏర్పడడం లో జాప్యం చెంది పూత ఆలస్యంగా రావడం జరుగుతుందన్నారు. క్రమం తప్పకుండా కొమ్మ కత్తిరింపులను జూన్ – జులై మాసం లలో చేసుకున్న వారి తోటలలో డిసెంబర్ మసం లో పూత రావడం జరుగుతుందనీ, ఆగస్టు మాసం లో తోటలు దున్ని ఎరువులు వేసిన తోటల్లో కూడా డిసెంబర్ మాసంలో పూత వస్తుందని తెలిపారు. కానీ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందు



వలన పూత రావడంలో జాప్యం జరుగుతుంది కాని ప్రస్తుతం కొన్ని సరైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లు అయితే పూత అధిక శాతం లో రావడమే కాకుండా పురుగులు తెగుళ్ల బారినుండి కాపాడుకోవచ్చని తెలిపారు.

ఇప్పటి వరకు పూత మొగ్గలు అసలు కనిపించని తోటలలో మరియు ఇంత వరకు దున్నని తోటలలో దున్ని నీరు అందించినచో పూత మొగ్గలు ఏర్పడి విచ్చుకోవడం జరుగుతుంది.

1 లీటరు నీటికి లాంఢసైహలోత్రిన్ 1 ML మరియు అసిపెట్ 2 గ్రాములు మరియు 12-61 3 గ్రాములు మరియు సిలికాన్ స్ప్రెడర్ 0.5 ML మరియు సాఫ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకున్నట్లులతే పూత త్వరగా వచ్చి పురుగులు మరియు తెగుళ్ల బారి నుండి తట్టుకోగలుగుతుందనీ, చలి తీవ్రత పెరగడం వలన వచ్చిన పూతలో కూడా బూడిద తెగులు ఆశించి పలదీకరణ చెందకుండా చేస్తుంది. కావున పూ మొగ్గలు విచ్చుకునే దశలో 1 లీటర్ నీటికి సల్ఫర్ 3 గ్రాములు మరియు బోరాన్ 2 గ్రాములు కలిపి పిచికారి చేయాలనీ,

గత 3 సంవత్సరాల నుండి జగిత్యాల జిల్లాలో మామిడి తోటలలో పూత మరియు పిందె దశలో తేనె మంచు పురుగు మరియు తామర పురుగు లు ఆశించి విపరితమైన నష్టా వస్తుందాన్నారు. క రైతులు ముందు జాగ్రత్తగా పైనా తెలిపిన పురుగు మందులు మరియు సూక్ష్మ పోషక మందులు ప్రస్తుతం పిచికారి చేసుకున్నట్లయితే ఆశించిన ఫలితాన్ని పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపినారు. వివరాలకు సంబందిత ఉద్యాన అదికారులను సంప్రదించి సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అనగా పూత కంటే ముందు, పూత దశలో పిందె దశలో కాయ దశలో మరియు కోత సమయంలో సరైన పద్దతులు అనగా పిచికారి మరియు ఎరువులు వేయడం వంటి పద్ధతులు పాటించినట్లు అయితే మామిడి తోటలలో అధిక దిగుబడి సాధించవచ్చు అని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి యం. అర్చన ఉద్యాన విస్తీరణ అధికారులు వంశీకృష్ణ, అన్వేష్ గ్రామ మామిడి రైతులు పాల్గొన్నారు

# సింగరేణి కే బొగ్గు బ్లాక్ లను కేటాయించాలి

**-ప్రైవేటు వారికి బొగ్గు బ్లాక్ టెండర్ వచ్చినా అడ్డు కుంటాం -ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కే కేటాయించాలని, టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఎట్టి పరిస్థితులలో అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. అవసరమైతే సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ ప్రాంత శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తాం ఖబడ్దార్ అంటూ కేంద్ర ప్రభుత్వానికి చురకలు అంటించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా చూస్తోందని ఆరోపించారు. ఇట్టి



టెండర్ ప్రక్రియలో ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా క్రిష్టా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన జెన్కో సంస్థ లు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేయడం గర్హనీయం అని అన్నారు. సింగరేణికి చెందాల్సిన బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు వారి చేతుల్లోకి వెళితే సింగరేణి మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని సూచించారు. అదేవిధంగా సింగరేణి లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాల ను స్ఫూర్తి తో సింగరేణి లో ఉద్యమాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్దన్, ఏఐటియుసి ఆర్జీ-3 బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్, ఆజీం పాషా, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ-అయోధ్య-ప్రయాగ్రాజ్కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్ యాత్ర

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ఆర్టీసీ-1 డిపో ఆధ్వర్యంలో కాశీ, అయోధ్య, ప్రయాగ్రాజ్ (త్రివేణి సంగమం)లకు ప్రత్యేక తీర్థయాత్ర టూర్ ప్యాకేజీని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఐ. విజయ మాధురి తెలిపారు. ఈ సూపర్ లగ్జరీ బస్సు 24-12-2025 (బుధవారం) మధ్యాహ్నం 2.00 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుండి బయలుదేరుతుందని తెలిపారు.ఈ యాత్రలో కాశీ, అయోధ్య, ప్రయాగ్రాజ్తో పాటు మైహర్, రాంటెక్, చందా మహంకాళి, చిత్రకూట్ తదితర ప్రసిద్ధ దేవాలయాలను దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ బస్సు డిసెంబర్ 29వ తేదీన తిరిగి కరీంనగర్ చేరుకుంటుందని పేర్కొన్నారు.ఈ తీర్థయాత్ర ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 7,200 కాగా, పిల్లలకు రూ. 5,400గా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7382849352, 9959225920, 8074690491 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

## అంతర్జాతీయ ఇంద్రజాలికుడు సామల వేణుకు 'పబ్లిక్ రిలేషన్స్ ఎక్సలెన్స్ - 2025' అవార్డు

**సూర్య కరీంనగర్**



డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్)లో జరుగుతున్న 47వ జాతీయ ప్రజాసంబంధాల సదస్సులో హైదరాబాద్కు చెందిన అంతర్జాతీయ ఇంద్రజాలికుడు సామల వేణుకు డిసెంబర్ 14న ఘన సత్కారం జరిగింది. నగరంలోని హోటల్ ఎమరాల్డ్లో నిర్వహించిన ఈ సదస్సులో, మ్యాజిక్ ద్వారా ప్రజాసంబంధాలకు విశేష ప్రాచుర్యం కల్పిస్తున్నందుకు గాను వేణుకు "పబ్లిక్ రిలేషన్స్ ఎక్సలెన్స్ – 2025" అవార్డును రాజ్యసభ సభ్యులు శ్రీ నరేష్ భన్సాల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ, సమాచార శాఖ మంత్రి గణేష్ జోషి, ప్రజాసంబంధాల జాతీయ అధ్యక్షులు అజీత్ పాటక్, రష్యన్ పీఆర్ కాంగ్రెస్ ఛైర్మన్ మిస్టర్ మైఖేల్ మస్లోవ్ (రష్యా) తదితరులు పాల్గొన్నారు.సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 650 మంది ప్రజాసంబంధాల నిపుణులు హాజరై, ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

## మాస్టర్స్ పట్టా పొందిన కరీంనగర్ మనీషా

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని కాపువడకు చెందిన చింతల మనిషా ఏ బొక్కల మనీషా ఇండియానా వెస్లియన్ యూనివర్సిటీ – మారియన్ క్యాంపస్ 4201 సౌత్ వాషింగ్టన్ స్ట్రీట్, అమెరికాలో మాస్టర్స్ ( MS) పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ మాస్టర్స్ పట్టా పొందిన సందర్భంగా వారు ఉన్నత స్థాయిలో ఎదగాలని మనసారా కోరుకుంటూ లయన్ చింతల లావణ్య – కిషన్ పటేల్ బొక్కల రేణుక – జయరాం పటేల్, బొక్కల సాయికిరణ్ పటేల్, కుటుంబ సభ్యులు, పురుమల్ల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సోమారపు వెంకటేశ్వర్లు, బట్టు రాజేందర్, కామిరెడ్డి రామిరెడ్డి, వెన్నం రజిత రెడ్డి, కామిరెడ్డి నరసిం హారెడ్డి, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**సూర్య కరీంనగర్**

సైనికుల వల్లనే నేడు మన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ది చెందుతున్నదని, దేశ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించేది వారేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని, సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందని వారు తెలుపుతూ పాకిస్తాన్ చెరలో బందిగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని, సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యేకు అబద్రతా బావం ఎక్కువ

- రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉండాలి - నువ్వు ఏ పార్టీలో ఉన్నావో తెలియదు

- దమ్ముంటే రాజీనామా చేసి మళ్లి పోటీ చేసి గెలిచి చూపించు

- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు ఆత్మవిశ్వాసం తక్కువ, అబద్రతభావం, ఆత్మన్యునత ఎక్కువగా కనబడుతుందని రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అంటే ఏమిటి, జిల్లాలో ఏమిమి ఉంటాయి, ఎట్లా ప్రవర్తించాలి ఎమ్మెల్యేకు తెలియాలి అన్నారు. కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలను ఏర్పాటు చేశారని, నా కృషితో జగిత్యాల కు మెడికల్ కాలేజీ వచ్చింది అని జగిత్యాల ఎమ్మెల్యే అనేది విడ్డురంగా ఉందని, మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఎన్ఎంసి గైడెలైన్స్ ఉంటాయి ఇన్ఫుయెన్స్ తో రాదు అన్నారు. కేసీఆర్ మెడికల్



కాలేజీలు 33జిల్లాలకు ఇచ్చారు.సరే మీరు ఎందుకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్టు అని ప్రశ్నించారు. మా నాన్న కాంట్రాక్టర్ కాదు.. స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ మీరు రాజకీయాల్లోకి వచ్చి కాంట్రాక్టర్ అయ్యారు అన్నారు. జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ జిల్లా అందరిది మెడికల్ కాలేజ్ విద్యార్థులకు మంచి విద్య అందాలి. సీఎం, ఆరోగ్యాశాఖ మంత్రి తో సంబంధం అడిగే హక్కు నాకు ఉంది బారాబర్ వస్తా జగిత్యాల జిల్లా అందరిది, మీలాగా వ్యక్తిగత విమర్శలు చేయలేదు అన్నారు. కోరుట్ల, మెట్పల్లి ఆసుపత్రుల గురించి వైద్యుల నియామకం, మౌలిక సదుపాయల గురించి అసెంబ్లీ లో అడిగిన.కోరుట్ల నియోజకవర్గ ప్రజలు రాజ్యాంగ బద్దంగా నన్ను ఎన్నుకున్నారు. నన్ను ఎవరు సీఎం దగ్గరకు తీసుకుపోవడానికి ప్రజల డబ్బు ప్రజలకు చెందాలి అన్నారు. జగిత్యాల ఆత్మగౌరవన్ని తాకట్టు పెట్టినారు.కోరుట్ల వాళ్ళు జగిత్యాల వస్తున్నారు అని అంటున్నారు.మీ ఆరోగ్య అవసరాల కోసం హైద్రాబాద్ వెళ్తున్నారు కదా అన్నారు.మీ వ్యక్తిగత పనుల కోసం జగిత్యాల ఆత్మగౌరవం తాకట్టు పెట్టారని విమర్శించారు. పెన్షన్ పెంపు, రుణమాఫీ, గత వేసంగి, వర్షాకాలపు సన్న వడ్ల బోనస్, కోసం సీఎం దగ్గరకు వెళదాం. ముందు మక్కల కొనుగోళ్ల డబ్బులు వేయండి. నేను కోరుట్లలో రాజీనామా చేస్తా మీకు దమ్ముంటే మీరు ఇక్కడ రాజీనామా చేయండి. ఇద్దరం జగిత్యాలలో పోటీ చేద్దాం అని సవాల్ విసిరారు.

## విటిసి లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 08 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ జి.వి. కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముం దుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ విటిసి లో నేర్పినటువంటి భద్రతా నియమా లను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని, గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని, బాగా చదువుకున్న వారు అంతర్గత పరీక్షలు రాసి పదో న్నతులు పొందాలన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేటూ జియం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, తనిఖీ బృందం సభ్యు లు వి.వి.మధుకర్, వి.వెంకటరాజు, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ ఎ. శ్రీనివాస్, శిక్షకులు యం.వీరన్న, ఎన్.సాంబయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3, ఎ.పి.ఎ.ఏరియాలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు, మంగళ వారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి ఏరియా పర్యటనకు విచ్చేసిన సందర్భముగా రామగుండం-3, ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని జియంలు సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. తదుపరి సెక్యూరిటీ కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ సిబ్బందిని పరిచయం చేసుకోవడం జరిగింది. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భద్రత సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పలు సెక్యూరిటీ చెక్ పోస్టులను తనిఖీ చేశారు. భద్రతా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ ఆస్తులు, సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్టేటూజియం లు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఐఇడి డిజియం బి.టి. మురళి కృష్ణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, జేమేదార్ కె.సదయ్య, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉడిపి-గోకర్ణ-గోవాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్ యాత్ర

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ ఆర్టీసీ-2 డిపో ఆధ్వర్యంలో ఉడిపి, గోకర్ణ, గోవా ప్రాంతాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సుతో తీర్థయాత్ర టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ ఎం. తెలిపారు. ఈ బస్సు 27-12-2025 (శనివారం) సాయంత్రం 6.00 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుండి బయలుదేరుతుందని తెలిపారు.ఈ యాత్రలో హంపి, హరిహర, కుక్కి శృంగేరి, ఉడిపి, మృగేశ్వర్, గోకర్ణ తదితర ప్రసిద్ధ దేవాలయాలను దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీన గోవా చేరుకొని, అక్కడి నుండి తిరిగి ప్రయాణమై జనవరి 2వ తేదీన కరీంనగర్కు చేరుకుంటుందని పేర్కొన్నారు.ఈ టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 5,500 కాగా, పిల్లలకు రూ. 4,200గా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9398658062, 7382850708, 8978383084 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

## సుడా చైర్మన్ ను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు

- సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్**



నూతనంగా ఎన్నికైన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుడా కార్యాలయా నికి వచ్చిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల సమస్యలు అభివృద్ధిపై నరేందర్ రెడ్డితో చర్చించారు.జిల్లా మంత్రుల సహకారంతో మరియు సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామని ఏసమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మా వద్దకు రావచ్చని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ను కలిసిన వారిలో చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య,దుబ్బపల్లి సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి,ఎలబోతారం సర్పంచ్ తప్పట్ల రాజు,జూబ్లీ నగర్ సర్పంచ్ కమలాకర్,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మీనారాయణ, బహదూరా?న్ పేట సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, దుబ్బపల్లి ఉప సర్పంచ్ అల్వాల శ్రీకాంత్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,వేల్పుల రవీందర్ రావు,మీసాల సాయిలు,బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో జేన్ ఆస్టిన్ 250వ జయంతి

**సూర్య, కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల విభాగంలో ఆంగ్ల రచ యిత్రి జేన్ ఆస్టిన్ 250వ జయంతిని జరుపుకుంటూ సభాధ్యక్షత వహిం చిన విభాగాధిపతి డా.విజయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతిభావంతుల కుటుంబంలో పుట్టి నవలా సాహిత్యంలో విశేషంగా కృషి చేశారని, కుటుంబ వ్యవస్థ గురించి విరివిగా రాసారని తన నవలలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ రచన వ్యాసాంగమంతా మధ్యతరగతి ప్రజల గురించి రాశారని మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు వివాహంతో జీవితంలో ఎదురయ్యే పరిస్థితుల గురించి, మానవతా విలువల గురించి రాశారని తన 'ప్రైడ్ అండ్ ప్రైజుడిస్'(అహం-అసూయ) నవల ఇంటర్మీడియట్ లోనే చదివానని, తన రచనలు, ఉత్తరాలు ఎన్నో విలువలను నేర్పుతాయని విద్యార్థులు ఇలాంటి రచయితల జీవితాలను అధ్యయనం చేసి భావితరానికి పునాదులు వేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగ అధ్యాపకులు డా.ప్రదీప్ రాజ్, హరికృష్ణ డా. జోస్లీనా, ఆంగ్ల పిజీ విభాగ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వెదిర సర్పంచిని సన్మానించిన వాగేశ్వరి కళాశాల.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన శనిగరపు అంజన్ కుమార్ ను వాగేశ్వరి కళాశాల ప్రిన్సిపల్స్ కలిసి మర్యాదపూర్వకంగా శాలువా కప్పిఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్స్ మాట్లాడుతూగ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకున్న వెదిర గ్రామ ప్రజల నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లోవిద్య పారిశుధ్యం మౌలిక సదుపాయాలు ఆరోగ్యం మరియు ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేసే సామర్థ్యం కలిగిన నాయకత్వం అంజన్ కుమార్ లోఉందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం ఐక్యతతో గ్రామం మరింత ప్రగతి సాధిస్తుందని ప్రజాప్రతినిధులు విద్యాసంస్థలు కలిసి పనిచేస్తే సమాజాభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రిన్సిపల్స్ అన్నారు. నూతన సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్ మాట్లాడుతూతనపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరి సహకారంతో వెదిర గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాగేశ్వరి కళాశాల ప్రిన్సిపల్స్ వెంకట్ రెడ్డి సతీష్ రమణ మనోజ్ పాల్గొని నూతన సర్పంచ్కు శుభాకాంక్షలు తెలిపారు.

## నష్టపోయిన రైతును ఒకసారిఆదుకోవాలి.

**సూర్య రామడుగు**



కరీంనగర్ పట్టణం విజయపురి 18వ డివిజన్లో అస్త పురం కొండగట్టు అనే రైతు గేదెల మేతకు కొనుగోలు చేసిన సుమారు 30 వేల గడ్డివాము అకస్మాత్తుగా నిప్పు అంటుకొని కాలిపోయింది. కాలిపోయిన గడ్డివామును బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి సందర్శించి ఏ విధంగా కాలిపోయింది అని రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతును ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. సందర్శించిన వారిలో అస్తపురం లింగయ్య గోదారి నరేష్ విద్యాసాగర్ గొల్ల రాజు తదితరులు సందర్శించారు.

## సార్...సీ-2 మురికి కాల్వ పై దృష్టి సారించండి

- నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని సీటు క్వార్టర్ల లో మురికి కాల్వ పై దృష్టి సారించాలని రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు ఆర్జీ 3 జి.ఎం నరేంద్ర సుధాకర్ రావు ను కోరారు. గ్రామంలోని లక్ష్మీ నగర్ ప్లాట్స్ లో మంగళవారం ఆమె పర్యటించారు. క్వార్టర్ల నుండి వచ్చిన మురుగునీరు భారీగా రోడ్డు పక్కన నిలిచి దుర్వాసన వస్తుందని ఆమె అన్నారు.వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.